రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 252 గురువారం 25-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

### 9 తెగల ఆదివాసీ విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాల తో పాటు

# "ఆదివాసీ సంస్కృతి కనుమరుగు" అవుతోంది



- 5వ షెడ్యూల్ లో భూములు మొత్తంగా లంబాడీల పరమైతున్నా యని ఆరోపిస్తున్న జాక్ చైర్మెన్
- భద్రాచలం, పాల్వంచ పెద్దమ్మ తల్లి,ఇల్లందు కోట మైసమ్మ దేవాలయ కమిటీల్లో ఆదివాసీ సభ్యులు ఉండేది, కాని ఇప్పుడు లేరు.
- ఆదివాసి 9 తెగల సమన్వయ కర్త ఆదివాసి జాబ్ చైర్మన్ చుంచు రామకృష్ణ





## హైదరాబాద్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్

హైదరాబాద్ : హైదరాబాద్‌ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు) పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ఐటీ, సప్లై చైన్, ప్రొక్యూర్‌మెంట్,

మిగతా 2లో



## మంచుకొండల్లో హింసాగ్ని

లేహ్ : కేంద్ర ప్రాంతం లద్దాఖ్‌కు రాష్ట్రహోదా కల్పించాల ని, లద్దాఖ్‌ను భారత రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ లేహ్ నగరంలో బుధవారం భా రీ ఎత్తున చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారా యి. ఈ ఆందోళనలను అడ్డుకునేందుకు ఆందోళన కారులను చెదరగొట్టేందుకు ప్రయత్నించిన భద్రతాబలగాలకు, ఆందోళన కారులకు మధ్య తలెత్తిన సంఘర్షణలు చివరకు కాల్పులకు దారి తీయడంతో నలుగురు ప్రాణాలు కోల్పో గా, 70 మంది తీవ్రంగా గాయపడ్డారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370 ని బీజేపీ నేతృత్వం లోని ఎన్‌డిఎ ప్రభుత్వం 2019 ఆగస్టు 5 న రద్దు చేసింది. ఆ రాష్ట్రాన్ని, జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. ఆ తర్వాత నుంచి రాష్ట్రహోదా పునరుద్ధరణ కోసం ఎప్పటినుంచో డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రహోదా, రాజ్యాంగపరమైన భద్రతలు కల్పించాలన్న డిమాండ్‌తో ఆందోళనకారులు బుధవారంలేహ్ నగర వీధుల్లోకి వచ్చారు. నిరసనలు హింసాత్మకంగా మారి రాళ్లు రువ్వడం, బీజేపీ కార్యాలయానికి, పోలీస్ వాహనాలకు నిప్పు పెట్టడం వంటి చర్యలకు పాల్పడ్డారు. వారిని కట్టడి చేసేందుకు పోలీసులు భాష్పవాయువును ప్రయోగించారు. ఇంకా అల్లర్లు ఆగకపోవడంతో భద్రతా దళాలు కాల్పులు చేయవలసి వచ్చింది. అక్కడ ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం ఇదే తొలిసారి. లద్దాఖ్‌కు రాష్ట్రహోదా కల్పించాలన్న డిమాండ్‌కు మద్దతుగా సెప్టెంబర్ 10 నుంచి నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. లద్దాఖ్ అపెక్స్ బాడీ (ఎల్ఎబి) యువజన విభాగం 35 రోజుల నిరాహార


మిగతా 2లో

## గ్రూప్-1 నియామకాలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్



హైదరాబాద్: గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల మెరిట్ లిస్ట్ రద్దుపై హైకోర్టు స్టే విధిస్తూ చీఫ్ జస్టిస్ ధర్మాసనం బుధవారం కీలక తీర్పు ఇచ్చింది. గతంలో సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేస్తూ డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. తుది తీర్పునకు లోబడి ఉత్తర్వులు కొనసాగుతాయని ధర్మాసనం స్పష్టం చేసింది. అలాగే గ్రూప్ 1 నియామకాలు జరుపుకోవచ్చంటూ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పుతో టిజిపిఎస్‌సికి భారీ ఊరట లభించినట్లు అయింది. గ్రూప్ 1 మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని, ఈ పరీక్షలను రద్దు చేయాలంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం ఈ పరీక్షల

మిగతా 2లో



## పక్కదోవ పడుతున్న కొలీజియం

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు ప్రస్తుత కొలీజియం వ్యవస్థ తీరుతెన్నుల పట్ల సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సిబి ఎ) తీవ్ర అసంతృప్తి , ఆందోళన వ్యక్తం చేసింది. కొలీజి యం ద్వారా ఇప్పుడు సుప్రీంకోర్టు, హైకోర్టులకు జరుగుతున్న న్యాయమూర్తుల ఎంపిక, నియామకాల ప్ర క్రియ బాగా లేదని న్యాయవాదుల అత్యున్నత సంఘం ఆక్షేపించింది. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించేందుకు ఏర్పాటు అయ్యే కొలిజీయం పనితీరు ఇప్పుడు పక్కదోవ పట్టినట్లు అయిందని, పలు సవాళ్లకు దారితీస్తోందని ఎస్‌సిబిఎ అధ్యక్షులు , సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ , న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌కు రాసిన లేఖలో తెలిపారు. ప్రతిభ ప్రాతిపదికన జడ్జిల ఎంపిక జరగాల్సి ఉంది. అదే విధంగా అన్ని స్థాయిలో

మిగతా 2లో



## హద్దుమీరితే కూల్చేయండి

## రైతు ద్రోహి కాంగ్రెస్



హైదరాబాద్ : అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పని కూడా చేయలేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. 'రైతు డిక్లరేషన్‌లో చెప్పిన ఏ ఒక్క హామీని అమలు చేయని రేవంత్ రెడ్డిది సిగ్గుమాలిన ప్రభుత్వం అని స్పష్టం చేశారు. బుధవారం తెలంగాణ భవన్‌లో కరీంనగర్‌కు చెం దిన ప్రముఖ డాక్టర్ దంపతులు ఒంటెల రోహిత్ రెడ్డి, గోగుల గౌతమి రెడ్డి (సీనియర్ గైనకాలజిస్ట్) కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సం దర్భంగా తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన స మావేశంలో కేటీఆర్ , కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వా ల వైఫల్యాలను ఎండగట్టారు. యూరియా కోసం రైతులు రోడ్డెక్కితే పోలీసులతో

మిగతా 2లో

# మోడీ..ఫెయిల్

స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ప్రభుత్వాలు విదేశాంగ విధానంలో వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని ఎంతో జాగ్రత్తగా కాపాడుకుంటూ వ చ్చాయని తీర్మానం పేర్కొంది.ప్రస్తుత మోడీ ప్రభుత్వం అమెరికా కు వ్యతిరేకంగా చైనా వైపు మొగ్గుచూపేందుకు అనుసరిస్తున్న బుద్ధితక్కువ ఊగిసలాటవల్ల భారత విదేశాంగ విధానం స్వతంత్ర ప్రతిపత్తికి భంగం వాటిల్లుతోందని, ఆయా ప్రభుత్వాల కృషి బూడిదపాలవుతోందని తీర్మానంలో పేర్కొన్నారు. వాణిజ్యం విషయంలో తన హెచ్చరికలవల్లనే భారతదేశం ఆపరేషన్ సిందూర్ నిలిపివేసిందని అమెరికా ప్రెసిడెంట్ పదే పదే చెబుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈ విషయంలో మోడీ సర్కార్ నిజాయతీగా వ్యవహరించేందుకు నిరాకరిస్తోందని కాంగ్రెస్ పేర్కొంది. భారత ప్రభుత్వం బేరసారాలు సాగిస్తున్నా ట్రంప్ భారత ఎగుమతులపై అధికసుంకాలను ప్రకటించాడని, దీనివల్ల భారతీయ కీలక పరిశ్రమలపై పె ద్ద దెబ్బ తగిలిందని సీడబ్ల్యూసీ తీర్మానం పేర్కొంది. అ మెరికా ప్రభుత్వం వందలాది మంది భారతీయులను అవమానించినా, వారి చేతులకు బేడీలు వేసి సైనిక విమానంలో అతి దారుణంగా భారతదేశానికి పంపినా మోడీ సర్కార్ పల్లెత్తు మాట అనలేదని, నిరసన తెలుపలేదని కాంగ్రెస్ దుయ్యబట్టింది.

గతంలో ట్రంప్ భారతీయులను నియమించుకోవద్దని మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి అమెరికా సంస్థలను కోరిన విషయాన్ని ప్రస్తావించింది. ఇప్పుడు ట్రంప్ హెచ్ -1బి వీసా విధానంలో పెను మార్పులవల్ల అమెరికా లోని లక్షలాది మంది భారతీయ పౌరుల భవిష్యత్ ప్రమాదంలో పడిందని సీ డబ్ల్యూ సీ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సంక్షోభాల ని వారణకు చైనా వైపు మొగ్గుచూపే ప్రభుత్వ ప్రయత్నం అత్యంత దారుణమైనదని కాంగ్రెస్ తీర్మానం పేర్కొం ది. భారతదేశ ప్రాదేశిక సమగ్రత, జాతీయ భద్రతకు చైనా పెద్దముప్పును కలిగిస్తుందని కాంగ్రెస్ హెచ్చరించింది. చైనా భారతీయ భూభాగాలను అక్రమించడం, కీలక గస్తీ కేంద్రాలు ఏర్పాటు చేయడాన్ని సర్కార్ నిరాకరిస్తున్నా, అనదికార వర్గాలు ధృవీకరిస్తున్న అంశాన్ని సిడబ్ల్యూసీ ప్రస్తావించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ కు చైనా అధికారులు ఇచ్చిన మద్దతు, ఆయుధ సహాయం విషయాన్ని గుర్తు చేస్తూ, ఇది మన భూభాగాన్ని చుట్టుముట్టే ముప్పు గా పరిణమించగలదని హెచ్చరించింది.ఆర్థికంగా చైనా దిగుమతులు ఇమ్మడి ముమ్మడిగా పెరిగిపోయాయని, ఇది వాణిజ్యాన్ని ఆయుధంగా వాడుకునే చైనాపై భారతదేశం ప్రమాదకరంగా ఆధారపడేలా చేసిందని సిడబ్ల్యూసీ విమర్శించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తన అధ్యక్షోపన్యాసంలో రానున్న బీహార్ ఎన్నికలు మోడీ అవినీతి సర్కార్ పతనానికి నాంది కాగలవని పేర్కొన్నారు. డిబ్ల్యూసీ వేదికగా ఖర్గే బీజేపీపై విమర్శనాస్త్రాలు సంధించారు. బీహార్ ముఖ్యమంత్రి నితిశ్ కుమార్‌ను బీజేపీ మానసికంగా రిటైర్ చేసిందని, ఆ యనను అనవసర భారంగా భావిస్తోందని ఎద్దేవా చే శారు. ఓట్ల చోరీ, ఆర్థిక మందగమనం, నిరుద్యోగం, స్వతంత్ర ప్రతిపత్తిగల రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం పరచడం వంటి పలు అంశాలపై బీజేపీని ఖర్గే తీవ్రంగా దుయ్యబట్టారు. అమెరాకా ప్రెసిడెంట్ డోనా ల్ట్ ట్రంప్ ఇటీవల ప్రకటనలు, భారతదేశానికి ఇబ్బంది కరంగా తీసుకుంటున్న చర్యలను కూడా స్పష్టం చేశా రు.ప్రధాని మోడీపై విమర్శలు గుప్పించారు. మోడీదౌత్య వైఫల్యం ఫలితంగానే అంతర్జాతీయ స్థాయిలో మన సమస్యలు ఎదుర్కొంటోందని విమర్శించారు. మోడీ నా స్నేహితులు అని చెప్పుకునే వారే, అనేక ఇబ్బందుల్లో నెడుతున్నారని ఖర్గే విమర్శించారు. ఓటు చోరీ , ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ అంశంపై బీజేపీని, ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకుని ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. ఓటర్ల జాబితాను అధికారికంగా తారుమారు చేస్తున్నప్పుడు బీహార్ లో విస్తృత స్థాయిలో సిడబ్ల్యూసీ సమావేశం నిర్వహించడం, దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి, కాంగ్రెస్ చిత్తశుద్ధిని, ప్రతిజ్ఞతను పునరుద్ఘాటించడం అవసరమని ఖర్గే అన్నారు. ఓట్లచోరీ అంశా న్ని లేవనెత్తిన తర్వాతే ఎన్నికల కమిషన్ ఓట్లదొంగతనం పై నిఘా పెట్టిందని రాహుల్ గాంధీ ఆరోపించా రు. అలంద్ లో ఓట్ల తొలగింపు పై కర్ణాటక సిఐడీకి అ ధారాలు అందిస్తారని ఆయన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను ప్రశ్నించారు.

ఓటర్ల జాబితా లో పేర్లు చేర్పు, లేదా తొలగింపు కోసం ఆధార్ ఆధారిత ధృవీకరణకు అవసరమయ్యే కొత్త ఈ వేరిఫికేషన్ ఫీచర్ ను ఈ సీ ప్రవేశ పెట్టిన విషయాన్ని రాహుల్ ప్ర స్తావించారు. కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో అనేక ఓట్లను రద్దుచేయాలని రాహుల్ గాంధీ గతంలో డిమాండ్ చేశారు. రాష్ట్ర సిఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాతే ఓట్ల దొంగతనంపై దర్యాప్తు చేస్తున్నది.

# హైదరాబాద్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్

మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా రూపాంతరం చెందుతోందని వివరించారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హెచ్ సి ఏ : హెచ్ సి ఏ హెల్త్‌కేర్ ఓ ప్రముఖ అమెరికన్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ కేపబిలిటీ సెంటర్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాలలో ప్రతిభావంతులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది. కాగా జీసీసీ, హెచ్ సి ఏ హెల్త్‌కేర్ కెపబిలిటీ సెంటర్ గ్లోబల్ ఆపరేషన్స్‌కు కీలకమైన హబ్‌గా పని చేస్తుంది. టెక్నలాజికల్ ఆవిష్కరణలను ప్రోత్సహించి అధిక నాణ్యత గల హెల్త్‌కేర్ అందించేందుకు ఈ సెంటర్ దన్నుగా పని చేయనుంది. 2025 చివరి నాటికి హెచ్‌సీఏ హెల్త్ కేర్ గ్లోబర్ కేపబిలిటీ సెంటర్ హైదరాబాద్‌లో 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఒక్క ఏడాదిలోనే 1,200 మందికి ఉద్యోగ అవకాశాలు 2026 నాటికి మరో 3 వేల మందికి జాబ్స్ రానున్నాయి. హెచ్‌సీఏ హెల్త్‌కేర్ అమెరికా, యూకేలో ప్రధాన కార్యకలాపాలను కొనసాగిస్తుంది. 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు, 3.16 లక్షల ఉద్యోగులు, వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు హెచ్‌సీఏ హెల్త్‌కేర్ సొంతం.

# పక్కదోవ పడుతున్న కొలీజియం

మ హిళలకు , ఇతర వర్గాలకు పారదర్శకత, సమానత ప్రాతిపదికన స్థానం కల్పించాల్సి ఉంది.ఇప్పుడు పలు హైకోర్టుల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందనే విషయాన్ని తాను ఈ లేఖలో తెలియచేస్తున్నానని పేర్కొన్నారు. ప్రస్తుత విధానం సమగ్ర మార్పులలో తీవ్రజాప్యంతో పలు అనర్థాలు తలెత్తుతున్నాయి. జుడిషియల్ సమగ్రతకు , వ్యవస్థపై ప్రజా విశ్వాసానికి గండిపడుతోందని తెలిపారు. ఇప్పుడున్న ఎంపిక సిఫార్సులు, తరువాతి ని యామకాలలో అనేక నిర్మాణాత్మక కొట్టొచ్చే లోపాలు ఉన్నాయి. ఇవి న్యా యవ్యవస్థ వైఫల్యాలకు దారితీసే ప్రమాదం ఉందని లేఖలో ఆందోళన వ్య క్తం చేశారు. ఇక పలు హైకోర్టులలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం దక్క డం లేదు. వారు అత్యున్నత స్థానాలలో ఉండటం లేదు. ఇవన్నీ కూడా తా ము అధికారిక లెక్కల ప్రకారం తెలియచేస్తున్నామని, 2024 ఫిబ్రవరి గణాంకాల మేరకు చూస్తే హైకోర్టులలో మహిళా న్యాయమూర్తుల సంఖ్య ఉండాల్సిన కోటాతో పోలిస్తే 9.5 శాతం ఉంది. ఇక సుప్రీంకోర్టు జడ్జిల విషయంలో ఇది నామమాత్రంగా 2.94 శాతం నమోదు అయి ఉందని, ఈ తేడా ఎప్పటికి తీరుతుంది? న్యాయవ్యవస్థలోనే న్యాయం ఎప్పుడు జరుగుతుందని వికాస్ సింగ్ ఘాటుగా ప్రశ్నించారు.

# రైతు ద్రోహి కాంగ్రెస్

పొట్టు పొట్టు కొట్టిస్తున్నారని, సూర్యాపేటలో యూరియా ఆందోళనలో పాల్గొన్న గిరిజన యువకుడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దాష్టికాన్ని మేము వదిలిపెట్టం. ఎస్సీ, ఎస్టీ, మానవ హ క్కుల కమిషన్ల దృష్టికి తీసుకు వెళతామన్నారు. రై తులను కొట్టడమేనా రాహుల్ గాంధీ చెప్పిన 'మొహబ్బత్ కీ దుకాణ్'? పాత రోజులు తెస్తానన్న రేవంత్‌రెడ్డి అన్నంత పని చేసి, రైతుల కళ్లల్లో కన్నీ ళ్లు తెప్పిస్తున్నాడని, ఈ దుస్థితి తెలంగాణకు ఎం దుకు వచ్చిందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం హామీలివ్వడం, వాటిని గాలికొదలడం తప్ప చేసిందేమీ లేదని కేటీఆర్ విమర్శించారు. 'జీఎస్టీలోని అడ్డగోలు స్లాబులతో 8 ఏళ్లలో రూ.15 లక్షల కోట్లు దోచుకున్నా రు. ఇప్పుడు బీహార్ ఎన్నికల కోసం స్లాబులు త గ్గించి, ప్రజలను పండుగ చేసుకోమనడం మోసం కాదా? దోచుకున్న ఆ డబ్బంతా తిరిగి ప్రజలకు చెల్లించాలన్నారు. మో డీ, చంద్రబాబు ఆడిస్తున్నట్లు ఆడుతున్న కోవర్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. 'చంద్రబాబు ప్రయోజనాల కోసమే మేడిగ డ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కర్ణాటకలో ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు 5 మీటర్లు పెంచడానికి రూ.70 వేల కోట్లు ఖర్చు పెడుతుం టే తప్పులేదు గానీ, కేసీఆర్ 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93 వేల కోట్లు ఖర్చు చేస్తే లక్ష కోట్ల అవినీతి జరిగిందని అబద్ధా లు ప్రచారం చేశారన్నారు. ఓటమిలో మన అధినాయకుడి తప్పు ఏమాత్రం లేదు..నాయకులుగా మనమే విఫలం అయ్యామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అలవికానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు చేతులు ఎత్తేసిందని, దీనిని మనం విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని కెటిఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సం స్థల ఎన్నికలు సమీపిస్తోన్న వేళ బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక పిలుపునిచ్చారు.పదేళ్ల పాటు మన నాయకుడు కేసీఆర్ బాగా పనిచేశారని, దేశంలో ఏ రాష్ట్రానికి సాధ్యం కాని అనే పనులు చేసి చూపించారని అన్నారు. రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ స్టేట్‌గా నిలిపారని, అయినా ఓడిపోయామంటే అందుకు మనమే కారణమన్నారు. మన నాయకుడు బాగా పనిచేశారని, మనమే ప్రజలకు చెప్పుకోవడంలో విఫలం అయ్యామని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. పార్టీ ఓటమిపై మన అందరం ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ గెలవడానికి కారణాలు ఏంటి?, మనం ఓడిపోవడానికి కారణాలు ఏంటి? అనే దానిపై అందరూ ఆరా తీయాలని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుం చి 8మంది ఎంపీలు గెలిచినా తెలంగాణకు వచ్చింది గుండు సున్నా అని కెటిఆర్ విమర్శించా రు. తెలంగాణ ప్రజలంతా స్థానికంగా ఉన్న తమ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోయినా కెసిఆర్ మాత్రం మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అనుకున్నారని తెలిపారు.అయితే అందరూ అలా అనుకోవడంతోనే కెసిఆర్ సిఎం కాలేకపోయారని కెటిఆర్ చెప్పుకొచ్చారు. బంగారు పళ్లెంలో పెట్టి ఇచ్చి న తెలంగాణను కాంగ్రెస్ నేతలు ఆగమాగం చేశారని మండిపడ్డారు. పకోడీలు అమ్మడాన్ని కూడా ఉద్యోగంగా చెప్పుకోవడం బీజేపీ నేతల మూర్ఖత్వం అన్నారు. (

# గ్రూప్-1 నియామకాలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయించాలని, లేకుంటే ఆ పరీక్షలను రద్దు చేసి తాజాగా నిర్వహించాలంటూ కీలక తీర్పుఇచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై డివిజన్ బెంచ్ లో అప్పీల్ చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్ణయించింది. అందులో భాగంగా టిజిపిఎస్‌సి హైకోర్టును ఆశ్రయించింది. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల్లో పలువురు హైకోర్టును ఆశ్రయించారు.ఎవరో ఒకరు తప్పు చేయడం వల్ల మొత్తం అందరిని శిక్షించడం సబబు కాదంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయిస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు ధర్మాసనం నిశితంగా పరిశీలించింది. ఈ కేసు తీర్పులో వినియోగించిన పదాలు, చేసిన వ్యాఖ్యల పట్ల ధర్మాసనం సందేహాలు వ్యక్తం చేసింది. ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి తన వాదనలు వినిపించారు. గ్రూప్-1 మెయిన్స్ రీవాల్యువేషన్ చేయాలని సింగిల్ బెంచ్ ఆదేశాలు ఇచ్చిందని న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రీవాల్యువేషన్ అనేది సర్వీస్ కమిషన్ నిబంధనల ప్రకారం ఉంటుందే తప్ప రీవాల్యువేషన్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండదన్నారు. పద్నాలుగు సంవత్సరాల తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరిగాయని వివరించగా, ఈ క్రమంలో హైకోర్టు పలు ప్రశ్నలు లేవనెత్తింది. టిజిపిఎస్‌కు ఇంటిగ్రిటీ లేదని సింగిల్ జడ్జి ఇచ్చిన ఆర్డర్‌లో ఉందని పేర్కొంది. ఇంటిగ్రిటీ అనేది చాలా సున్నితమైన పదమని, మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్ లాంటివి ఏమైనా జరిగాయా అని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది.సింగిల్ జడ్జి తీర్పులో చాలా సున్నితమైన పదాలు ఉపయోగించారని హైకోర్టు అభిప్రాయపడింది. బయాస్, ఇంటిగ్రిటీ అనే పదాలు ఉపయోగించారని, బయాస్ అంటే ఎవరికైనా ఫేవర్ చేశారా? వాటికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా ? ఇలాంటి విషయాలపై తీర్పు ఇచ్చేటప్పుడు అన్ని పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రూప్-1 పోస్టులు భర్తీ కాలేదా? 2014 నుండి అసలు గ్రూప్-1 రిక్రూట్‌మెంట్ జరగలేదా? 2014 నుండి టిజిపిఎస్‌సి ఎక్స్‌టెన్షల్‌లో ఉందా? వంటి పలు ప్రశ్నలు సంధించింది. ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు వేరువేరు హాల్‌టికెట్లు జారీ చేయడాన్ని సింగిల్ బెంచ్ తీర్పులో తప్పుబట్టారని ఏజీ న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. హైదరాబాద్ కోఠి మహిళా వర్సిటీలో పురుషులకు మూత్రశాలలు లేవని అందుకే ఆ రెండు కేంద్రాలను మహిళలకే కేటాయించామని ఏజీ తెలిపారు. దివ్యాంగులకు సమీపంలో ఉన్న కేంద్రాలను కేటాయించామన్నారు. హాల్‌టికెట్ల జారీ విషయంలో టిజిపిఎస్‌సికి అధికారం ఉందని చెప్పగా, పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సిజె పేర్కొన్నారు.

నిబంధనల ప్రకారం మూల్యాంకనం జరగలేదని ఎంపిక కాని అభ్యర్థుల తరఫు న్యాయవాదుల వాదన పట్ల స్పందించిన సిజె జవాబు పత్రాలు చూడకుండా మూల్యాంకనం సరిగ్గా జరగలేదని ఎలా చెబుతారని ప్రశ్నించింది. ఈ క్రమంలో సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించింది. అయితే తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సిజె జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ తేల్చి చెప్పారు. న్యాయస్థానం స్టే విధించడంతో గ్రూప్ 1 ర్యాంకర్లకు ఊరట లభించింది.

## హద్దుమీరితే కూల్చేయండి

వాషింగ్టన్ : ప్రపంచంలోని రెండు బారీ శక్తుల మధ్య వివాదం ము దురుతోంది. నాటో కూటమి దేశాల గగనతల సరిహద్దులను ఉల్లంఘించి రష్యా ఫైటర్ జెట్లు దూసుకురావడంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే రష్యా విమానాలను కూల్చేస్తామన్నారు. ఆయన ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల సం దర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఆ తర్వా త ఓ విలేకరి " అలాంటి పరిస్థితుల్లో నాటోసభ్య దేశాలు, ర ష్యా వి మానాలన కూల్చేయాలా ? " అని ప్రశ్నించగా, దీనికి ట్రంప్ "అవు ను కూల్చేస్తాం " అని బదులిచ్చారు. ఇటీవల కాలంలో నాటో దేశాలై న పోలాండ్, ఎస్తోనియా సహా పలు నాటో సరిహద్దుల్లోకి రష్యా ఫైటర్‌జెట్లు చొరబడిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ట్రంప్ రష్యా , ఉక్రెయిన్‌పై ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు.ఉక్రెయిన్ 2014 నుంచి కోల్పోయిన తన భూభాగం మొత్తం తిరిగి పొందగలదని తాను అభిప్రాయానికి వచ్చినట్టు పేర్కొన్నారు. ఈ యుద్ధం రష్యాను ఓ 'పేపర్ టైగర్'గా మార్చేసింది. ఈ యుద్ధం వల్ల దానికి భారీగా డబ్బు ఖర్చవుతోంది. పె ట్రోలియం విక్రయాలతో నిధుల సంపాదన కష్టంగా మారిందన్నారు. "సమయం, ఓపిక, ఐరోపా సమాఖ్య, ముఖ్యంగా నాటో మద్దతుతో ఉక్రెయిన్ తన భూభాగం తిరిగి పొందడం ఎందుకు సాధ్యం కాదు. అంతకు మించి కూడా పొందవచ్చునేమో ఎవరికి తెలుసు. పుతిన్, ర ష్యా భారీ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయి. ఉక్రెయిన్ చేతలకు సమ యం ఆసన్నమైంది" అని ఆ పోస్టులో హెచ్చరించారు. ట్రంప్ పోస్టు భారీ మార్పునకు చిహ్నమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు.

## మంచుకొండల్లో హింసాగ్ని


దీక్షకు పిలుపునిచ్చింది. ఈ విభాగం 15 మంది సెప్టెంబర్ 10 నుంచి నిరాహార దీక్ష సాగిస్తున్నారు. వీరిలో ఇద్దరి ఆరోగ్యం క్షీణించి పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో సెప్టెంబర్ 23 న ఆస్పత్రికి తరలించారు. ఈనేపథ్యంలో లద్దాఖ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబి) యువజన విభాగం తాజా నిరసనలకు పిలుపునిచ్చింది.రాష్ట్రహోదా కోసం పర్యావర ణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ కూడా గత రెం డు వారాలుగా నిరాహార దీ క్షచేస్తున్నారు. ఆందోళన లు హింసాత్మకంగా మారడంతో తన 15 రోజుల దీ క్ష విరమించారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలు ఎ లాంటి ఫలితాలు ఇవ్వకపోవడంతోనే యువత నిస్పృహ చెందారన్నారు. ఇది జెన్‌జెడ్ విప్లవంగా అభివర్ణించారు. లద్దాఖ్ లోనూ, దేశంలోనూ అస్థిరత, అశాంతి తాము కో రుకోవడంలేదని తమ మద్దతుదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వీడియో సందేశాన్ని ఎక్స్‌ఖాతాలో పంపించారుఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం శాంతి భద్రతల దృష్ట్యా ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడే సమావేశాలు, ర్యాలీలపై నిషేధం విధించింది. ముందుగా అనుమతి లేకుండా ఎలాంటి ప్రకటనలు చేయరాదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అందుకే కేంద్రం జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వలేదు : ఒమర్ అబ్దుల్లా శ్రీనగర్ : కేంద్రంలోని అధికార బీజేపీపై జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడు తూ జమ్ముకశ్మీర్‌లో బీజేపీ అధికారం కోల్పోయిందని, అం దుకే రాష్ట్ర హోదా ఇవ్వలేదని ఆరోపించారు. ఫలితాలు బీజేపీకి అనుకూలంగా ఉంటేనే రాష్ట్రహోదా ఇస్తామనుకోవడం కరెక్ట్‌కాదు.ఇది ప్రజలకు అన్యాయం చేయడమేనని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పాలనను అక్క డి ప్రజలు మూడేళ్లుగా నిరసిస్తున్నారు. తమ భూమి, సంస్కృతి, వనరుల పరిరక్షణ కోసం రాజ్యాంగ భద్రత ఉండాలని కోరుతున్నారు. వారి డిమాండ్లపై కేంద్రం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఇరు వర్గాల మధ్య చర్చలు జరిగినా ఆశించిన ఫలితం రాలేదు. ఈ నేపథ్యం లోనే అక్టోబర్ 6న చర్చలకు రావాలని పిలుపు వచ్చింది.

## మన పవర్ తెలంగాణ సమాజానికి తెలుసు:కల్వకుంట్ల కవిత



పాత ఉద్యమకారులంతా ఒక్కటైతే మన పవర్ ఏందో తెలంగాణ సమాజానికి తెలుసని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు పాండురంగా రెడ్డి, బీఎస్పీ మల్కాజిగిరి ఇన్‌ఛార్జ్ అందుగుల సత్యనారాయణ సహా పలువురు ఉద్యమకారులు మాజీ ఎంపీ కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ఆనాడు అందరం ఉద్యమంలో పని చేశామని రాష్ట్రాన్ని సాధించిన విన్నింగ్ టీమ్‌గా నిలిచామని అన్నారు. ఇప్పుడు మనందరి మందు ఉన్న లక్ష్యం సామాజిక తెలంగాణను సాధించుకోవడమేనని తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు, యువత, ఆడబిడ్డలు అందరూ బాగుండాలన్నారు.ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. పెట్టుకున్న కొత్త లక్ష్యం కోసం పాత ఉద్యమకారుల పునరేకీకరణ జరుగుతోందని, పాత శక్తులంతా ఒక్కటైతే మన పవర్ ఏందో తెలంగాణ సమాజానిక తెలుసని అన్నారు. పాండురంగా రెడ్డి అన్న డెడికేషన్ గురించి తెలంగాణ మొత్తం తెలుసని, ఆయన మీద ఎన్నో కేసులు ఉన్నాయని, ఉద్యమంలో కూడా కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. నాటి ఉద్యమంలో తమ్ముడు సిరిపురం యాదయ్య చనిపోతే పాండురంగా రెడ్డి చాలా ఎమోషనల్ అయ్యారని గుర్తు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన వ్యక్తి సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ జాగృతిలో చేరడం సంతోషమని అన్నారు. ఇలాంటి శక్తులు మనకు ఒక్కో జిల్లాలో యాడ్ అవుతూ ఉన్నారని, వారందరికీ ఓపెన్ హార్ట్‌గా వెల్కమ్ చెబుతున్నానని తెలిపారు.ఉద్యమకారులు కూడా ఉద్యమకారుల ఫోరమ్ పేరుతో పని చేసేందుకు ముందుకు వస్తున్నారని స్పష్టం చేశారు. కళా కారులు కూడా తమ పోరాటానికి మద్దతివ్వాలని కోరుతున్నారని తెలిపారు. పేదల పక్షాన నిలవడమే జాగృతి ప్రధాన లక్ష్యమని, కుత్బుల్లాపూర్‌లో హైడ్రా నిరుపేదల ఇళ్లు కూల్చితే మొదట వారికి మద్దతుగా నిలిచింది జాగృతేనని అన్నారు. జాగృతిలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని కవిత తెలిపారు.

## వచ్చే ఏడాది నుంచి ఇంటర్ లో కొత్త సిలబస్



రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో శుక్రవారం (సెప్టెంబర్ 26) పేరెంట్స్ మీటింగ్ నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం కావాలని తెలిపారు. పేరెంట్ టీచర్ మీటింగ్ లో పిల్లల చదువు, హాజరు, ప్రవర్తనపై చర్చించాలని సూచించారు. తల్లిదండ్రుల నుంచి సూచనలు తీసుకోవాలని పేర్కొన్నారు.నాణ్యమైన విద్య, డ్రాపౌట్స్ తగ్గించేందుకు ప్రతి నెలా ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య పలు అంశాలపై మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.దసరా సెలవుల తర్వాత విద్యార్థుల హాజరుపై పూర్తిస్థాయిలో దృష్టి సాధించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అమలు చేస్తున్న ముఖ గుర్తింపు హాజరుతో విద్యార్థుల హాజరు క్రమంగా పెరుగుతుందని అన్నారు. తద్వారా విద్యా ప్రమాణాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ విద్యా సంవత్సరం ప్రవేశాలు పెరిగినట్లు వెల్లడించారు. గత విద్యా సంవత్సరం 83,635 ప్రవేశాలు నమోదు కాగా ఈ ఏడాది 91,853 ప్రవేశాలు నమోదయినట్లు కృష్ణ ఆదిత్య తెలిపారు.అక్టోబర్ నుంచి పాఠ్యపుస్తకాల ప్రక్రియ ప్రారంభం : వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త సిలబస్ అమలు చేయాలని నిర్ణయించినట్లు కృష్ణ ఆదిత్య తెలిపారు.

# అమ్మవారి దయ తో గ్రామాలు సస్యశ్యామలం





## దేవి నవరాత్రుల పలు మండపాలను సందర్శించిన మల్లి బాబు యాదవ్.

తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 24.శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్, మేకల మల్లిబాబు మల్లిబాబు యాదవ్ పలు దేవి మండపాలను సందర్శించి దేవి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు చేశారు. తదనంతరం పండితాపురం గ్రామంలో పేదలకు ప్రభుత్వం నుండి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఏ పని చేయాలన్నా శక్తి అవసరమని, ఆ శక్తికి ప్రతిరూపమే అమ్మవారని, ఈ నవరాత్రి ఉత్సవ కార్యక్రమాలలో మొదటి మూడు రోజులు అమ్మవారిని దుర్గాదేవిగా, తర్వాత మూడు రోజులు, సరస్వతి దేవిగా, తర్వాత మూడు రోజులు లక్ష్మీదేవిగా అలంకరించబడి పూజలు అందుకోవడం జరుగుతుందని, ఈ మూడవ రోజున అన్నపూర్ణాదేవి ని మనస్ఫూర్తిగా పూజించి, దర్శించుకుంటే అన్న పానాధులకు ఎలాంటి లోటు ఉండదని, గ్రామాలు పచ్చని పైరులతో సస్యశ్యామలం గా పచ్చగా కళకళలాడతాయని పండితులు చెప్తారని తెలిపారు. సాధ్యమైనంత త్వరలో ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని, ఎంత త్వరగా పూర్తయితే అంత తొందరగా బిల్లులు మంజురవుతాయని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ విషయంలో శ్రద్ధ తీసుకుంటుందని, ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్, జన్నారపు లింగయ్య, భూక్య నాగేంద్రబాబు, వేముల రాంబాబు, గునగంటి నాగరాజు, అశోక్, బత్తుల రాములు గుడివాడ శ్రీను, రేళ్ళ నాగమణి కళావతి, బండి లక్ష్మీనర్స్ తురక రవి బండి నాగరాజు, బండి పాపయ్య గుండ్ల వెంకన్న, పూజారి గణపతి బొట్ల మధు, పంచాయతీ సెక్రెటరీ శంకర్ మరియు తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అన్నదాతలను పట్టించుకోకుంటే పుట్టగతులు ఉండవు: సిపిఐ ఆగ్రహం




తొలి సమయం, వనపర్తిసెప్టెంబర్, 24.అన్నదాత కష్టాలను పట్టించుకోకపోతే కేంద్ర రాష్ట్ర పాలకులకు పుట్టగతులు ఉండవని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ విమర్శించారు. యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో పానగల్ అంబేద్కర్ చౌక్ నుంచిఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం వద్దకు ర్యాలీ నిర్వహించి , ఆఫీస్ వద్దధర్నా నిరసన చేపట్టారు. డిప్యూటీ ఎమ్మార్వో అశోక్ కుమార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బస్తా ఏరియా కోసం నెలల తరబడి పంపిణీ కేంద్రాల వద్ద అన్న పానీయాలు మాని పడిగాపులు పడుతున్నారని కొందరు సొమ్మసిల్లి పడిపోగా మరికొందరు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఎన్నికల్లో వేదికలపై అన్నదాత దేశానికి వెన్నెముక అంటూ గొప్ప మాటలు చెప్పే పాలకులు, యూరియా లేక అల్లాడుతుంటే పంపిణీ కేంద్రాల వైపు కన్నెత్తి చూడటం లేదన్నారు. జిల్లాలో ఒక్క ఎంపీ, ఎమ్మెల్యే ,మంత్రి యూరియా కేంద్రాల దగ్గరికి వెళ్లి వారి పరిస్థితి పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. యూరియా కొరత ఉండడంతో బస్తా యూరియా దక్కించుకునేందుకు క్యూ లైన్ లో రైతులు కొట్లాడుకునే పరిస్థితి వచ్చిందన్నారు. రెండు నెలలుగా ఇదే పరిస్థితి ఉందన్నారు. యూరియా సరఫరా చేయాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వాన్నిదన్నారు. వారి నిర్లక్ష్యం వల్లే రాష్ట్రానికి రావలసిన యూరియా రాక ఇబ్బందులు వచ్చాయన్నారు. రైతుల కష్టానికి కారణం బిజెపి ప్రభుత్వమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని అంచనా వేసి ముందే యూరియా తెచ్చుకోలేకపోవటం రాష్ట్ర ప్రభుత్వం చేతకాని తనమే అన్నారు. ఈరోజు ప్రధానమంత్రి సీఎం ఎమ్మెల్యే ఎంపీ పదవులు రైతులు పెట్టిన బిక్షేనని పాలకులు గుర్తించకపోతే వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఇప్పటికే రోడ్ ఎక్కారని ఆగ్రహం కట్టలు తెంచుకోకముందే జాగ్రత్త పడాలని హెచ్చరించారు. రైతు యూరియా కొడతను తీర్చకుంటే రైతులను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ, జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేశ్, చిన్న రాముడు, కమ్మావుపెంటయ్య, మాల కురుమయ్య, అంజి, సంతోష్, కుర్వ హనుమంతు, చిన్న కురుమయ్య, సహదేవుడు, మల్లెపు బాలస్వామి, కురుమమ్మ తదితరులు పాల్గొన్నారు

# రైస్ మిల్లులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్







తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 24పౌర సరఫరాల శాఖ, అదనపు కలెక్టర్ శ్రీ ఖీమ్యా నాయక్ గారు ఈ రోజు శ్రీరంగపూర్ మండలంలో పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ఆయన వెంట జిల్లా మేనేజర్ (%జూ%) శ్రీ జగన్మోహన్, డీసీఎస్ఓ శ్రీ కాశీ విశ్వనాథ్, ఎంఆర్ఓ శ్రీ రాజు, డీటీ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.ఖరీఫ్ 2024-2025 మరియు రబీ 2024-2025 సీజన్‌లకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (%జవీ=%) డెలివరీని వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మిల్లుల యజమానులను ఆదేశించారు. అల్ అజీజ్ ( %ఛీఝస్త్రుఝతీఝశ్రీఝ% ) రైస్ మిల్లు, లక్ష్మీ వారాహి రైస్ మిల్లు, లక్ష్మీ నరసింహ రైస్ మిల్లులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మిల్లులలో నిల్వ ఉన్న వేలం ధాన్యం (%ూబష్ఱశీఅ ూఝసఎ%) వివరాలను కూడా తనిఖీ చేశారు.మిల్లు యజమానులతో మాట్లాడిన అదనపు కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సీఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం సీఎంఆర్‌ను పౌర సరఫరాల సంస్థకు అప్పగించాలని ఆదేశించారు.ఈ తనిఖీలు సీఎంఆర్ డెలివరీ ప్రక్రియలో జాప్యాన్ని నివారించడానికి మరియు రైతుల ప్రయోజనాలను కాపాడటానికి ఉద్దేశించబడ్డాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి మిల్లర్లు సహకరించాలని ఆయన కోరారు.

# ఎబ్బేరు మున్సిపాలిటీకి భారీ నిధులను మంజూరు చేయించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

### ప్రెస్ మీట్ లో నాయకుల వెల్లడి



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 25 పెబ్బేరు మండలంలోని వనపర్తి అభివృద్ధి ప్రదాత శ్రీ తూడి మేఘా రెడ్డి గారు పెబ్బేరు మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా నగర అభివృద్ధి సంస్థ ప్రత్యేక నిధుల నుండి %+.ా చీశీ:254%ద్వారా ₹15 కోట్ల రూపాయలుమంజూరు చేయించడం జరిగిందని.పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేడు ప్రెస్ క్లబ్ లో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రాములు యాదవ్ గారిలి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో వనపర్తి నియోజకవర్గ %ూ% బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి,జిల్లా %ూజ% సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ అశ్విని సత్యాన్నారాయణ, %ూవీజ% డైరెక్టర్ రామన్ గౌడ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,జిల్లా %ూజ% సెల్ మాజీ కోశాధికారి దుపం సర్వేష్, మండల నాయకులు దయాకర్ రెడ్డి,మైనర్టీ నాయకులు షకీల్,యుగేందర్ రెడ్డి,టౌన్ ఉపధ్యక్షులు సునీల్ కుమార్,వీరాస్వామి నాయుడు,యువనాయకులు రణధీర్ రెడ్డి, ఉత్తమ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పాషన్న ఆశయాల సాధనకై పోరాడుదాం.



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 24.భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)జాతీయ ప్రధానకార్యదర్శి అమరుడు కామ్రేడ్ ఎస్కే.ముక్తార్ పాషన్న ఆశయాల సాధనకై పోరాడాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు. కామ్రేడ్ పాషన్న 5వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కామ్రేడ్ పాషన్న చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు.కామ్రేడ్ పాషన్న కార్మిక సమస్యల పరిష్కారం కొరకు ఉన్నత చదువులను మధ్యలో వదిలి కార్మికోద్యమానికి అంకితమై జీవితాంతం నిస్వార్ధంగా కార్మికుల కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు.2020 సెప్టెంబర్24న కరోణ కాటుకు కామ్రేడ్ పాషన్న అమరుడయ్యాడని అన్నారు.కార్మిక రాజ్య స్థాపనకొరకు పనిచేయడమే కామ్రేడ్ పాషన్నకు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షులు రావూరి ఉపేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జిల్లా కన్వీనర్ మోకాళ్ళ రమేష్,ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి శ్రీనివాస్, ఏరియా కమిటీ కార్యదర్శి డి.మోహన్ రావు నాయకులు పందిర్లపల్లి వీరన్న,డి. నూనేశ్వరరావు,బి.లాలు,రేసు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికులకు 5,500 బోనస్ ఇవ్వడం సిగ్గుచేటు

### సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సీఐటీయూ రాష్ట కార్యదర్శి విమర్శ




తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 24.సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జేఏసి ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ధర్నా.జే ఏ సి నాయకులు యాకుబ్ షా వలి, రామ్ సింగ్, అబ్దుల్ నబి తాళ్లూరి కృష్ణ, మల్లెల వెంకటేశ్వర్లు, పాయం వెంకన్న, కే రఘు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## వనపర్తి రాజా గారి బంగ్లాలో శవన్నవరాత్రి ఉత్సవాలు.



తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 24రాజా గారి బంగ్లాలో శవన్నవరాత్రి మూడవ రోజు పూజలో పాల్గొన్న వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక వేదిక. పూజ తరువాత రాజా కృష్ణదేవరావు గారిని ఆయన కుమారుడు ఆరుద్ర దేవా రావు ను సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు %ఎ=% సతీష్ యాదవ్. రాజావారు మాట్లాడుతూ సేవా రంగంలో డాక్టర్ తెచ్చుకున్న సతీష్ యాదవ్ పాత బస్టాండ్ రీఓపెనింగ్ కొరకు ఎనలేని కృషి చేశారనీ. అలాగే పాలిటెక్నిక్ భవనానికి మరమ్మత్తుల కోసం హైదరాబాదు వరకు వెళ్లి చీఫ్ సెక్రటరీ, విద్య, ఫైనాన్స్ సెక్రటరీలను కలసి వినతి పత్రం సమర్పి%శీ%చి ఫండ్స్ రిలీజ్ కొరకు కృషి చేశారనీ. ఆయనను అభినందించారు.

సతీష్ యాదవ్ మాట్లాడుతూ పాత బస్టాండ్ కొరకు మాకు సహకరించిన రాజావారు వనపర్తి అభివృద్ధికి కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్,గౌనికాడి యాదయ్య బొడ్డుపల్లి సతీష్, గంధం భరత్, శివకుమార్, నాగరాజు, రామస్వామి సుధాకర్ చారి మల్లిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో దేవి శరణ్య నవరాత్రి ఉత్సవాలు.





తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 24ఈరోజు వనపర్తి పాత బజార్ లో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో దేవి శరణ్య నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా  మూడోరోజు అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని  ఈరోజు 600 మందికి పైగా అన్నదానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ అమ్మవారి యొక్క మహిమలు మహిమానితమని అమ్మవారిని కొలిసిన వారికి కోరికలు తీరుతాయని భక్తులు విశ్వసించి ఈ యొక్క నవరాత్రుల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దాదాపుగా 30 మంది భవాని మాల స్వీకరించడం జరిగినది కావున పట్టణ ప్రజలు ప్రముఖులు ఈ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి యొక్క కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాం . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భవాని దీక్ష భక్తులు కాలనీవాసులు యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# గత ప్రభుత్వ తప్పిదాలు నూతన ప్రభత్వం చేయ్యోద్దు

వెంటనే జాబ్ క్యాలెండర్ ను ప్రకటించాలి,

నిరుద్యోగ యువత మనోభావాలు గౌరవించకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయి

హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళం పెల్లి హుస్సేన్



తొలిసామయం, డెస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 25: నిరుద్యోగుల కోసం దీక్ష కూర్చొని, ఉస్మానియా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న అశోక్ ను హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ అఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్. మరియు టీం సభ్యులు పరామర్శించి,  సంఘీభావం తెలపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేయాలని ఎంతోమంది పేద విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు  గత ప్రభుత్వం చేసిన తప్పిదాలే నూతన ప్రభుత్వం చేయకూడదని అన్నారు. నిరుద్యోగ యువత మనోభావాలు గౌరవించని ప్రభుత్వాలు కూలిన సంఘటనలు ప్రభుత్వం గుర్తుంచుకోవాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్స్ డీఎస్సీ  గ్రూప్స్  నోటిఫికేషన్ ఇచ్చి  వెంటనే జాబ్ కేలండర్ రిలీజ్ చేసి నిరుద్యోగ యువతీ యువకులకు  ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,

# దంతాలపల్లి మండలం లో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే రామచంద్రనాయక్



తొలి సమయం దంతాలపల్లి సెప్టెంబర్ 24: దంతాలపల్లి మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో 25 లక్షల విలువగల కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్, రామచంద్రనాయక్. తదనంతరం మండలంలోని నిదానపురం గ్రామంలో 12 లక్షల రూపాయల విలువగల అంగన్వాడి కేంద్ర నూతన భవనానికి భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు,.ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పార్టీ నాయకులు బట్టు నాయక్, కొమ్మినేని రవీందర్ ,నవీన్ రెడ్డి, సంపేట రాము, కొమ్ము వాసు, నెమ్మది యాగయ్య, సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## 9 తెగల ఆదివాసీ విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాల తో పాటు

# “ఆదివాసీ సంస్కృతి కనుమరుగు” అవుతోంది







- 5వ షెడ్యూల్ లో భూములు మొత్తంగా లంబాడీల పరమైతున్నా యని ఆరోపిస్తున్న జాక్ చైర్మెన్
- భద్రాచలం, పాల్వంచ పెద్దమ్మ తల్లి,ఇల్లందు కోట మైసమ్మ దేవాలయ కమిటీల్లో ఆదివాసీ సభ్యులు ఉండేది, కాని ఇప్పుడు లేరు.
- ఆదివాసి 9 తెగల సమన్వయ కర్త ఆదివాసి జాబ్ చైర్మన్ చుంచు రామకృష్ణ

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల సెప్టెంబర్ 24:** భద్రాద్రి కొత్త గూడెం, చర్ల మండలం లోని పలు గ్రామాల్లో సెప్టెంబర్ 28 చలో భద్రాచలం కార్యక్రమంలో భాగంగా సన్నాహక సమావేశాలు మరియు మొబలైజేషన్ కార్యక్రమాలు  ఆదివాసి జాక్ చైర్మెన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త ఆదివాసి జాక్ చైర్మన్ చుంచు రామకృష్ణ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్లో ఆదివాసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ ఆర్థిక పరమైన వెసులుబాటు కల్పించింది అన్నారు. 1/70,పెసా వంటి ప్రత్యేక చట్టాల ద్వారా ఆదివాసీల మనుగడకు భద్రతను కల్పించింది అన్నారు.. కాని ఎమర్జెన్సీకాలం 1976 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా గాంధీ ని మెదక్ నియోజకవర్గంలో పోటీ చేసి గెలవడం కోసం పెట్టబద్ధతలేని లంబాడీలకు ఎస్టీ జాబితాలో చేరడం కోసం అక్రమ దారిని ఏర్పరిచింది అన్నారు. రాజ్యాంగ సవరణ లేకుండా. ఆంత్రపాలాజికల్ ఎవిడెన్స్ లు లేకుండా, అడ్డగోలుగా ఎస్టి జాబితాలో చేర్చి ఆదివాసీల నడ్డి విరిచేసిందని అన్నారు 49 సంవత్సరాల నుండి ఏజెన్సీలో లంబాడాలు పాగా వేశారని, విద్య ఉద్యోగం, ఆర్థిక రాజకీయ అవకాశాలను తన్నుకు పోవడమే కాకుండా ఆదివాసీల సంస్కృతిని నాశనం చేస్తున్నారని అన్నారు,

# పట్టుదల,దీక్ష,దక్షతలతో  విద్యార్థులు ఉన్నత విద్యలో రాణిస్తున్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి .

తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 24   పోటీ పరీక్షలలో అత్యున్నత ప్రతిభ విద్యార్థులు సాధించడానికి కె.సి.ఆర్  కృషి కారణమని మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజల జీవన ప్రమాణాలు, ఆదాయ వనరులు ముందుచూపుతో కె.సి.ఆర్  పెంచడంతో తల్లిదండ్రులు ఆర్థిక వేసలుబాటు వల్ల తమ పిల్లలను ఉన్నత విద్యలవైపు ప్రోత్సహించడం హర్షదాయకం అని అన్నారు. తెలంగాణలో అనతికాలంలోనే ఎం.బి.బి.ఎస్,  ఐఐటి ఇంజనీరింగ్ విద్యలలో ర్యాంకులు సాధించారని అన్నారు.ఈరోజు పెద్దగూడెం గ్రామానికి చెందిన బురాన్ స్వామి కుమారుడు హుసేన్ ఎం.బి.బి.ఎస్ మరియు వనపర్తి పట్టణం 22వ వార్డుకు చెందిన చీర్ల కార్తీక్ సాగర్ , ఇటీవల విడుదలైన పీజీ సెట్ ఫలితాల్లో ఎమ్మెస్సీ ఫిజిక్స్ రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్ సాధించి విజయం సాధించారు.  ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి  వారి నివాసంలో శాలువా తో సన్మానించి  భవిష్యత్తులో ఉన్నత స్థాయి కి ఎదగాలని అభినందించారు.  ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్  వాకిటి శ్రీధర్  నందిమల్ల అశోక్ మండల  పార్టీ అధ్యక్షులు కేమాణిక్యం స్టార్ రహీం, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, మాజీ సర్పంచ్ కొండన్న, లక్ష్మీకాంత్ రెడ్డి, మంద రాము, పానుగంటి



విజయమోహన్, అంపటి రాము, రఘు, వినోద్, చోటు,  కొలమయ్య, విజయబాబు, సాయి.

# మణుగూరు బీసీ మహిళా కమిటీ నూతన పదవుల విభజన

తొలి సమయం, మణుగూరుసెప్టెంబర్,  24.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం, మణుగూరులో బీసీ క్యాంపు ఆఫీసులో ఈరోజు బీసీ మహిళా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహిళా మండల అధ్యక్షురాలు బాసెట్టి కవిత , పెద్దలు జీవి , రెండు జిల్లాల ఇన్‌ఛార్జి రాష్ట్ర కార్యదర్శి బుర్ర సోమేశ్వర్ గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సాంబశివరావు,, మండల కోశాధికారి పోదిల వీరబాబు, మండల సహాయక కార్యదర్శి ముత్యం రమేష్ , బుర్ర సదానందం గౌడ్  పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల బీసీ మహిళా కమిటీకి నూతన బాధ్యతలను కేటాయించారు. అందులో భాగంగా ..

మండల ప్రచార కమిటీ కార్యదర్శిగా బొల్లు నర్సమ్మ ముదిరాజ్ .
మండల ఉపాధ్యక్షురాలిగా చింత విజయలక్ష్మి .
మండల కోశాధికారిగా గూడారపు శిరీష .మండల గౌరవ సలహాదారుగా రోహిణి యాదవ్ . నియమితులయ్యారు.
కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఈరోజు నుండి అధికారికంగా




తమ తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ మహిళా సంఘటిత శక్తి సమాజంలో మార్పుకు దారితీస్తుందని, బీసీ హక్కుల సాధన కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సమావేశం చివరలో “జై బీసీ %–% జై జై బీసీ” నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది.

ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ బుర్ర సోమేశ్వర్ గౌడ్, మణుగూరు మండల గౌరవ అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పెనుగొండ సాంబశివరావు, మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం కోశాధికారి పొదిల వీరబాబు, బీసీ సంఘం కమిటీ సభ్యులు గుర్రం శ్రీనివాస్ ,మధు, బీసీ సంక్షేమ సంఘం మహిళా కమిటీ అధ్యక్షులు, బాసెట్టి కవిత, ప్రధాన కార్యదర్శి, బింగి రమాదేవి, గౌరవ అధ్యక్షురాలు, జయమ్మ, కోశాధికారి, శిరీష, మరియు కొత్తగా నియమితులైన వారు తదితరులు పాల్గొన్నారు..

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



తొలి సమయం పెద్ద వంగర సెప్టెంబర్ 24పెద్దవంగర మండలం గంట్లకుంట గ్రామంలోని చింతల కుంటలో ఉన్న స్థంభానికి డిష్ వైర్ మరమ్మతుల కోసం వెళ్లి గల్లంతైన అవుతాపురం గ్రామానికి చెందిన %దీ=వా% పార్టీ యూత్ నాయకుడు కమ్మగాని అశోక్ మరణించటంతో అక్కడికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో వారితో పాటు జిల్లా, మండల, గ్రామ ముఖ్య నాయకులు, యూత్, సోషల్ మీడియా నాయకులు ఉన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నూతన చైర్మన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్



తొలి సమయం నరసింహులపేట సెప్టెంబర్ 24:నర్సింహులపేట మండలం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నూతన చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా, భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఈ సందర్భానికి ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోగా, మంగళవాయిద్యాలు మరియు హారతుల మధ్య ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరై, నూతన పాలకమండలి చైర్మన్ వేముల విజయపాల్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది. భక్తుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతులు ,రోడ్లు, నీటి సదుపాయం, పార్కింగ్ స్థలాలు, వసతి గృహాల నిర్మాణం వంటి పనులకు ప్రభుత్వం సహకరిస్తుంది. ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధుల సమీకరణ, విరాళాల సేకరణ వంటి కార్యక్రమాలకు కూడా మేము తోడ్పడతాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, మండల అధ్యక్షుడు జినకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసోజ్ రాజశేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు దస్రు నాయక్, యువనేత ఓరుగంటి శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, స్థానిక నాయకులు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కొత్త చైర్మన్‌కు అభినందనలు తెలిపారు. వేదికపై ఆలయ అర్చకులు వేదమంత్రాలతో మంగళవాయిద్యాలు వాయించగా, రంగురంగుల పూలతో అలంకరించిన దేవాలయ ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమం భక్తులకు ప్రసాద వితరణతో ముగిసింది.

## నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో కళ్యాణలక్ష్మి షాదిముబారక్ చెక్కుల కార్యక్రమం



తొలి సమయం నర్సింహులపేట సెప్టెంబర్ 24 :నర్సింహులపేట మండల కేంద్రంలో డిప్యూటీ స్పీకర్ మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ కళ్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు..ప్రధాన అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచంద్రునాయక్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో ఆర్థిక సాయం అవసరమున్న వ్యక్తులకు ప్రత్యక్షంగా సహాయం అందించబడింది. డాక్టర్ రాంచంద్రునాయక్ ఈ సందర్భంలో మాట్లాడుతూ, "ప్రభుత్వ పథకాలు ప్రజల జీవితాలను మెరుగుపరచే విధంగా రూపకల్పన చేయబడ్డాయి. ఈ విధమైన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులను తీసుకొస్తాయి. ప్రతి వ్యక్తి కి ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయి" అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,500 రూపాయల కు గ్యాస్ ,కొత్త రేషన్ కార్డులు లు ఇస్తున్నాం, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు పూర్తి చేశాం, ప్రజలకు అందుబాటులో ఉండి గత ప్రభుత్వం చేయని పనులు మా ప్రజా ప్రభుత్వం ద్వారా అభివృద్ధి పనులు చేస్తున్నాం అని చెప్పారు, ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్, మరిపెడ బంగ్లా బ్లాక్ అధ్యక్షుడు దాసరోజు రాజశేఖర్ ,వెన్నం రవీందర్ రెడ్డి, పోలేపాక రజినీకాంత్, %ర్% సెల్ అధ్యక్షులు దాస్రు, గౌని యాదగిరి, సోషల్ మీడియా అధ్యక్షులు చిర్ర సతీష్ , బోబ్బా సోమిరెడ్డి, అలువాల శ్రీను, వేముల జైపాల్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, దోమల యాదగిరి, ధర్మారావు రాములు, తోట సురేష్ వివిధ గ్రామాల అధ్యక్షులు ,పార్టీ నాయకులు, పాల్గొన్నారు

# నేడే భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కేంద్రం లో టి జే యం యు జనరల్ బాడీ సమావేశం..

### యూనియన్ లో బాధ్యతతో పనిచేసే వారికి పట్టం..

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్.

తొలి సమయం కొత్తగూడెం సెప్టెంబర్ 24:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 25 బుధవారం మధ్యాహ్నం 1 గంట నుండి 4 గంటల వరకు జిల్లా జనరల్ బాడీ సమావేశం జరుపనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశం కొత్తగూడెం లోయర్ బ్రిడ్జి పక్కన ఎంటి ఆర్ బొమ్మ కి వెనుక ఉన్న బీసీ హాల్ లో జరుగుతుందని తెలిపారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ఎస్ సురేష్ యాదవ్ లు,రాష్ట్ర కమిటీ తరుపున పలువురు నాయకులు, జిల్లాల ఇంచార్జీలు హాజరవుతారని కావున జిల్లాలో ఉన్న యూనియన్ కమిటీ సభ్యులు, మండల, నియోజకవర్గం అధ్యక్షులు, సెక్రటరీ లు, కొత్తగా కమిటీలో ఎన్నుకోబడే సభ్యులు, యూనియన్ సభ్యులు భారీగా హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేస్తారని అధ్యక్షులు శంకర్ కోరారు. మన జిల్లాలో సుమారు 100 మంది సభ్యులుండగా ఇప్పటి వరకు 30 మందికి పైగా పదవులు ఇచ్చిన ఘనత మన యూనియన్ దే నని, యూనియన్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ఇది మన యూనియన్ అని చెప్పుకొనే విధంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సమానమే అని సదుద్దేశ్యంతో ప్రతి సభ్యునికి యూనియన్ ఐడి కార్డ్ అందజేస్తున్నారని, ప్రతి ఒక్కరినీ నాయకుడిలా చేయ్యాలనే గొప్ప సంకల్పం మన రాష్ట్ర అధ్యక్షులు వారికే చెందుతుందని సగర్వంగా జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ తెలిపారు. జిల్లాలో ఇంకా 10 ముఖ్యమైన పోస్టుల కూడా ఇవ్వాలని, ఈ సమావేశములోనే రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యములో జిల్లా కమిటీ వేసి జిల్లా బాధ్యతలు అప్పగించడం జరుగుతుందన్నారు. మన యూనియన్ లో బాధ్యతతో పని చేసే వారికే పట్టం కట్టాలనే ఉద్దేశ్యంతో మన జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ నాయకులు కృత నిచ్చయంతో ఉన్నామని తెలిపారు. కావున మన యూనియన్ సభ్యులు ప్రతి ఒక్కరు మీ ఆధార్, పత్రిక, చానల్ సంస్థ ఐడి కార్డ్ జీరాక్స్ తీసుకొని, మీ వంతు బాధ్యతగా పాత, కొత్త సభ్యులను అధిక సంఖ్యలో చేర్పించి, అందరిని హాజరయ్యే విధంగా జిల్లా అంత జర్నలిస్టులు కదిలి రావాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ పిలుపునిచ్చారు.

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరీ చేయాలి

### గార్ల మండల అఖిలపక్ష నేతల డిమాండ్



తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 24:గార్ల రాంపురం మధ్యలో గల పాకాలేటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరీ చేసి వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని గార్ల మండల అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు తెలంగాణ విద్యావంతులు వేదిక ఆధ్వర్యంలో పాఖాలేటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం బుధవారం నాడు సిపిఎం గార్ల మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో అఖిలపక్ష నేతలు పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఈ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి జరుగుతున్న అసత్య ప్రచారాలను అఖిలపక్ష నేతలు తీవ్రంగా ఖండించారు. ప్రజలను పక్కదారి పట్టించేలా జరుగుతున్న ప్రచారంలో నిజానిజాలను ప్రజలే గ్రహిస్తారని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపిన పలు అభివృద్ధి పనుల ప్రతిపాదన జాబితాలో గార్ల నుండి వయా రాంపురం మద్దివంచ గుండ్రాతి మడుగు వరకు గల రోడ్డును అభివృద్ధి పరచుటకు మరియు అందులో భాగంగా పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని సైతం కలుపుకొని పంపిన ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం మాత్రమే తెలిపినదనీ వారు అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం అనేక ప్రజా పోరాటాలు నిర్వహించినప్పటికీ ఈ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వాలు పూనుకోకపోవడం ఈ ప్రాంత ప్రజల పట్ల ఆయా ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడమే అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి కావలసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం అయినా సరే మంజూరు చేసి బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగా తన పూర్తి చేసి రాంపురం మద్దివంశ పులిగుట్ట తండా కొత్త తండా తదితర గ్రామాల ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నడుస్తున్న తెలంగాణ ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. పాఖాలేరు ఉధృతంగా ప్రవహించినప్పుడు ఎంతోమంది ప్రాణాల పోతున్నప్పటికీ ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని ఓట్లతో ముడి పెట్టడం పాలక పార్టీలకు సరికాదన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వజంపాల తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు. సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల నాయకులు ఎండి షర్ఫుద్దీన్, బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు రాహుక విమల్ కుమార్ జైన్, బిజెపి మండల అధ్యక్షులు నక్క శివకృష్ణ బిఎస్పి మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న టిఆర్ఎస్ నాయకులు ముంగి రాములు టీజేఎస్ నాయకులు ఎడ్ల రాజేందర్ సేవాలాల్ సేన నాయకులు గుగులోత్ సాయికుమార్ జనసేన నాయకులు సంపత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎన్ హెచ్ ఆర్ సి.అక్షర జ్యోతి దినపత్రిక ఆవిర్భావం..

### ఎన్ హెచ్ ఆర్ సి. జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం..

### ఎహాజరైన ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు కదిరి రాము, ప్రకాష్ రెడ్డి పాటిల్ రిటైర్డ్ ఏఎస్పి సదానంద రెడ్డి, నేషనల్ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ న్యాయవాది నాగుల శ్రీనివాస్ యాదవ్, ఆల్ ఇండియా జర్నలిస్ట్ ఫోరం నాయకులు విశ్వనాథరెడ్డి

### జాతీయ మానవప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎన్ హెచ్ ఆర్ సి."అక్షర జ్యోతి దినపత్రిక ఆవిర్భావం"

### -ఎన్ హెచ్ ఆర్ సి. జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం హాజరైన ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు కదిరి రాము, ప్రకాష్ రెడ్డి పాటిల్ టైర్డ్ ఏఎస్పి సదానంద రెడ్డి, నేషనల్ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ న్యాయవాది నాగుల శ్రీనివాస్ యాదవ్, ఆల్ ఇండియా జర్నలిస్ట్ ఫోరం నాయకులు విశ్వనాథరెడ్డి




తొలి సమయం డెస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 24: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రెండు తెలుగు రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో అక్షర జ్యోతి దినపత్రి మరియు న్యూస్ ఛానల్ ను హైదరాబాదులోని బీసీసీఈ భవన్లో జరిగిన ఆవిర్భావ కార్యక్రమంలో ప్రారంభించారు. జాతీయ మానవ హక్కుల కమిటి (ఎన్ హెచ్ ఆర్ సి) జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అవినీతి అక్రమాల నిర్మూలనే లక్ష్యంగా ఈ పత్రిక, చానెల్ పనిచేస్తాయని డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పేర్కొన్నారు. ఈ సమావేశానికి హాజరైన ముఖ్యఅతిథులు, వక్తలు మాట్లాడుతూ విలువలతో కూడిన వార్తలు రాయాలని, నీతి నిజాయితీతో పేద ప్రజల పక్షాన నిలబడే విధంగా ప్రజల గొంతుకై పని చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది కదిరి రాము, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి పాటిల్, ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ లీడర్ ఆర్కే ప్రసాద్, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సదానంద రెడ్డి, అఖిలభారత జర్నలిస్టుల ఫోరం నాయకులు విశ్వనాథరెడ్డి, తెలంగాణ హైకోర్టు హెూంశాఖ మాజీ ఏజీపీ గౌతం కుమార్, ప్రముఖ ప్రజా ఉద్యమాల నాయకుడు మునిగాల మల్లేష్, ఉద్యోగ సంఘాల నాయకులు నాగేశ్వరరావు, ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, ఉపాధ్యక్షులు మీదింటి శివవీర్ రెడ్డి, కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, బొమ్మిడాల మురళి, మంచాలక్క,అధికార ప్రతినిధులు కోటగిరి సతీష్, దుర్గం రఘునాథ్, ప్రచార కార్యదర్శి ఇంజం సాంబశివరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు గౌని నాగేశ్వర్రెడ్డి, ఉచత శ్రీకాంత్, వీసంపల్లి నగేష్, అస్మత్ ఉన్నిసా, పాక శ్రీనివాస్ యాదవ్, సంజీవ, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు అర్జున్ సింగ్, ప్రచార కార్యదర్శి లావణ్య, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్,జిల్లాల అధ్యక్షులు మెరుగు రాంబాబు, బండి సదానందం,పెట్టేం రాజు, తాటికంటి రవికుమార్, ఎజ్జ రాజయ్య, ఎం ఎ వకీల్, మల్లెపల్లి సువర్ణ రెడ్డి, చారగొండ బాబు, నీలం వెంకటమధు, ముక్కెర్ల బిక్షపతి, బి.సిద్దు, కాలే సురేందర్, నాగార్జున రావు,ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరు వెంకటేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న, ప్రచార కార్యదర్శి సంగీత, విజయవాడ ఇన్చార్జి పివి సుధాకర్ రావు, వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం, హనుమకొండ, వరంగల్ జిల్లాల ప్రధాన కార్యదర్శి పల్లెవేని మహేష్, సంగం రమేష్ తదితర తెలంగాణ, ఆంధ్ర జిల్లాల, మండలాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రెండు తెలుగు రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో అక్షర జ్యోతి దినపత్రి మరియు న్యూస్ ఛానల్ ను హైదరాబాదులోని బీసీసీఈ భవన్లో జరిగిన ఆవిర్భావ కార్యక్రమంలో ప్రారంభించారు. జాతీయ మానవ హక్కుల కమిటి (ఎన్ హెచ్ ఆర్ సి) జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అవినీతి అక్రమాల నిర్మూలనే లక్ష్యంగా ఈ పత్రిక, చానెల్ పనిచేస్తాయని డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పేర్కొన్నారు. ఈ సమావేశానికి హాజరైన ముఖ్యఅతిథులు, వక్తలు మాట్లాడుతూ విలువలతో కూడిన వార్తలు రాయాలని, నీతి నిజాయితీతో పేద ప్రజల పక్షాన నిలబడే విధంగా ప్రజల గొంతుకై పని చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది కదిరి రాము, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి పాటిల్, ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ లీడర్ ఆర్కే ప్రసాద్, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సదానంద రెడ్డి, అఖిలభారత జర్నలిస్టుల ఫోరం నాయకులు విశ్వనాథరెడ్డి, తెలంగాణ హైకోర్టు హెూంశాఖ మాజీ ఏజీపీ గౌతం కుమార్, ప్రముఖ ప్రజా ఉద్యమాల నాయకుడు మునిగాల మల్లేష్, ఉద్యోగ సంఘాల నాయకులు నాగేశ్వరరావు, ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, ఉపాధ్యక్షులు మీదింటి శివవీర్ రెడ్డి, కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, బొమ్మిడాల మురళి, మంచాలక్క,అధికార ప్రతినిధులు కోటగిరి సతీష్, దుర్గం రఘునాథ్, ప్రచార కార్యదర్శి ఇంజం సాంబశివరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు గౌని నాగేశ్వర్రెడ్డి, ఉచత శ్రీకాంత్, వీసంపల్లి నగేష్, అస్మత్ ఉన్నిసా, పాక శ్రీనివాస్ యాదవ్, సంజీవ, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు అర్జున్ సింగ్, ప్రచార కార్యదర్శి లావణ్య, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్,జిల్లాల అధ్యక్షులు మెరుగు రాంబాబు, బండి సదానందం,పెట్టేం రాజు, తాటికంటి రవికుమార్, ఎజ్జ రాజయ్య, ఎం ఎ వకీల్, మల్లెపల్లి సువర్ణ రెడ్డి, చారగొండ బాబు, నీలం వెంకటమధు, ముక్కెర్ల బిక్షపతి, బి.సిద్దు, కాలే సురేందర్, నాగార్జున రావు,ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరు వెంకటేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న, ప్రచార కార్యదర్శి సంగీత, విజయవాడ ఇన్చార్జి పివి సుధాకర్ రావు, వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం, హనుమకొండ, వరంగల్ జిల్లాల ప్రధాన కార్యదర్శి పల్లెవేని మహేష్, సంగం రమేష్ తదితర తెలంగాణ, ఆంధ్ర జిల్లాల, మండలాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దిన పత్రిక తొలి సమయం



# మహాదానం.. మనమూ చేద్దాం!

**మన రక్తం మనల్ని బతికిస్తుంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఇతరుల జీవం నిలబెడుతుంది. రక్తం అమృతభాండం లాంటిది. పంచుకున్నకొద్దీ పెరుగుతుంది. ప్రమాదాల్లోనో, ప్రసూతి సమయంలోనో, శస్త్ర చికిత్సల కారణంగానో ఎవరికి రక్తం అవసరమైనా.. స్వచ్ఛందంగా అందిద్దాం. మన రక్తంలో మానవత్వం ప్రవహిస్తున్నదని నిరూపించుకుందాం శరీరంలోని వివిధ అవయవాలకు ప్రాణవాయువును చేరవేసే వాహకం.. రక్తం. మనిషికి శ్వాస ఎంత ముఖ్యమో, రక్తమూ అంతే ప్రధానం. శ్వాస ద్వారా మనం తీసుకున్న ప్రాణవాయువును ప్రధాన అవయవాలైన.. గుండె, మెదడు, ఊపిరితిత్తులు, మూత్రపిండాలతో పాటు అన్ని అంతర్గత భాగాలకూ అందిస్తుంది రక్తం. రోడ్డు ప్రమాదాలు, ఇతర సంఘటనలు జరిగినప్పుడు రోగి శరీరంలోని రక్తం ధారాపాతంగా బయటికి పోతుంది. ఫలితంగా ఒంట్లోని రక్తం తగ్గిపోతుంది. మెదడు, గుండె తదితరాలకు రక్త సరఫరా నిలిచిపోవడంతో.. ఆక్సిజన్ కూడా అందదు. వివిధ అవయవాలు పనిచేయడం మానేస్తాయి.ఈ పరిస్థితుల్లో రోగి మరణించే ఆస్కారమూ ఉంది. కాబట్టే ప్రమాదాల్లో తీవ్ర రక్తస్రావానికి గురైనవారికి తక్షణం రక్తం ఎక్కిస్తారు వైద్యులు. మహిళల విషయానికొస్తే.. చాలా మందికి కాన్పుల సమయంలో రక్తస్రావం జరుగుతుంది.**



అలాంటప్పుడు బయటి నుంచి రక్తం అవసరం అవుతుంది. గుండె, కాలేయం, కిడ్నీలు తదితర భాగాలకు శస్త్రచికిత్సలు జరిగినప్పుడు, ఇతర ఆపత్సమయాల్లోనూ రోగులకు రక్తం ఎక్కించాల్సిందే. ఆలస్యమైనకొద్దీ ప్రాణగండమే. ఈ క్రమంలోనే రక్తదానానికి ప్రాధాన్యం పెరిగింది. రక్తదాన ఆవశ్యకతను జనంలోకి తీసుకెళ్లి.. రక్తదాతలను ప్రోత్సహించే క్రమంలో ఏటా జూన్ 14ను 'ప్రపంచ రక్తదాతల దినోత్సవం'గా జరుపుకొంటారు. ఎముక మజ్జ రక్తానికి జన్మస్థానం. తొమ్మిది రకాలు రక్తంలో ఎనిమిది ప్రధాన గ్రూపులతోపాటు, మరొక అరుదైన గ్రూపు కూడా ఉంది. ఆ ఎనిమిదిలో నాలుగు పాజిటివ్ అయితే, నాలుగు నెగెటివ్. సుమారు 90 శాతం మంది పాజిటివ్ గ్రూపులకు చెందిన రక్తాన్నే కలిగి ఉంటారు. అందులో ఎక్కువ మంది 'ఒ-పాజిటివ్' పరిధిలోకి వస్తారు. రెండో స్థానంలో 'ఎ-పాజిటివ్', మూడో స్థానంలో 'బి-పాజిటివ్', నాలుగో స్థానంలో 'ఎబి-పాజిటివ్' ఉంటారు. ఇవి కాకుండా.. ఎ-నెగెటివ్, బి-నెగెటివ్, ఎబి-నెగెటివ్, ఒ-నెగెటివ్ గ్రూపులూ ఉంటాయి. ఈ ఎనిమిదింటిలో 'ఎబి-నెగెటివ్' అరుదైంది. ప్రతి వెయ్యిమందిలో ఆరుగురికి మాత్రమే ఈ గ్రూపు రక్తం ఉంటుంది. ఇక, అన్నిటికంటే అపురూపమైంది 'బాంబే బ్లడ్ గ్రూప్'.

### అత్యవసర పరిస్థితుల్లో

ఒ-పాజిటివ్ రక్తాన్ని అత్యవసర పరిస్థితుల్లో పాజిటివ్ గ్రూప్‌కు చెందిన.. అంటే ఎ-పాజిటివ్, బి-పాజిటివ్, ఎబి-పాజిటివ్ వ్యక్తులకు ఎక్కించవచ్చు. కానీ, నెగెటివ్ గ్రూపులకు అంటే.. ఎ-నెగెటివ్, బి-నెగెటివ్, ఎబి-నెగెటివ్, ఒ-నెగెటివ్ గ్రూపుల వారికి అస్సలు ఎక్కించకూడదు. అలా చేస్తే ప్రాణాంతకం కూడా. ఒ-నెగెటివ్ రక్తాన్ని మాత్రం అన్నిరకాల పాజిటివ్, నెగెటివ్ గ్రూపుల రోగులకు ఎక్కించవచ్చు. అందుకే దీన్ని 'యూనివర్సల్ డోనర్' అని పిలుస్తారు.

### బాంబే బ్లడ్‌గ్రూప్

1952లో మొదటి సారిగా డాక్టర్ భేండే అనే వైద్యుడు.. ముంబైలో ఈ అరుదైన గ్రూపును గుర్తించారు. కాబట్టే, దీనికి బాంబే బ్లడ్‌గ్రూప్ అని పేరు పెట్టారు. పదివేల మందిలో ఒకరికి మాత్రమే ఈ తరహా రక్తం ఉంటుంది. బాంబే గ్రూపు వ్యక్తులకు ఆ గ్రూపునే ఎంచుకోవాలి. మరే ఇతర రకాన్నీ ఇచ్చేందుకు వీలులేదు.

### ఏం ఉంటాయి?

సాధారణంగా దాతల ద్వారా సేకరించిన రక్తం నుంచి రెండు రకాల ద్రవాలను, రెండు రకాల కణాలను తీస్తారు. అందులో ముఖ్యమైంది 'ప్యాక్డ్ రెడ్ బ్లడ్‌సెల్స్'. 'రెడ్ బ్లడ్‌సెల్స్' అనీ అంటారు. రక్తంలో ఎర్ర రక్తకణాలు, తెల్ల రక్తకణాలు, ప్లేట్‌లెట్స్, ప్లాస్మా.. అనే అనే నాలుగు ప్రధాన పదార్థాలు ఉంటాయి. వీటినే 'కాంపొనెంట్స్'గా వ్యవ హరిస్తారు. ఒక వ్యక్తి నుంచి సేకరించిన రక్తాన్ని ప్రత్యేక పద్ధతి ద్వారా వేరు చేస్తారు. ఆ ప్రక్రియలో ఎర్ర రక్తకణాలన్నీ అడుగు భాగానికి చేరుకుంటాయి. ప్లాస్మా పైకి తేలుతుంది. ప్లేట్‌లెట్స్ మధ్యభాగంలో ఉండిపోతాయి. వీటిని ప్రత్యేక పద్ధతి ద్వారా వేరుచేస్తారు. అవసరాన్ని బట్టి రోగులకు ఎర్ర రక్తకణాలు, ప్లాస్మా, ప్లేట్‌లెట్స్ ఎక్కిస్తారు.

### ఎర్ర రక్తకణాలు

ఎర్రరక్త కణాలున్న ద్రవాన్ని రెడ్ బ్లడ్‌సెల్స్(ఆర్‌బీసీ) అంటారు. ఎర్ర రక్తకణాలు శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను చేరవేస్తాయి. ఎర్ర రక్తకణాలను 43 రోజుల పాటు నిల్వ ఉంచవచ్చు. గుండె, కాలేయం, కిడ్నీ మార్పిడి వంటి శస్త్ర చికిత్సలు, కాన్పులు, ప్రమాదాల సమయంలో ఎక్కిస్తారు. పరిస్థితి తీవ్రతను బట్టి రక్తహీనత ఉన్న వారికి కూడా ఎర్ర రక్త కణాలను అందిస్తారు.

### ప్లేట్‌లెట్స్

ప్లేట్‌లెట్స్ రక్తస్రావాన్ని అరికడతాయి. శరీరం నుంచి ధారాపాతంగా కారిపోకుండా అడ్డుపడతాయి. శస్త్ర చికిత్సలు, రోడ్డు ప్రమాదాల్లో రోగికి తీవ్ర రక్తస్రావం జరిగినప్పుడు.. ఈ కణాలను ఎక్కిస్తారు. క్యాన్సర్, డెంగ్యూ వంటి విషజ్వరాలు ప్రబలినప్పుడు రోగి శరీరంలో ప్లేట్‌లెట్స్ తగ్గుతాయి. అప్పుడు కూడా ఈ కణాల అవసరం ఏర్పడుతుంది. ప్లేట్‌లెట్స్ కణాలను ఐదు రోజులు నిల్వ చేయవచ్చు.

### ప్లాస్మా ద్రవం

అగ్ని ప్రమాద బాధితులకు ఎక్కువగా ప్లాస్మా ఎక్కిస్తారు. ఇలాంటి సందర్భంలో ఒంటిమీది చర్మం కాలిపోయి మాంసం తేలుతుంది. రక్తంలోని ద్రవ పదార్థం ఆవిరైపోతుంది. ప్లాస్మాకు శరీరంలోని విష పదార్థాలను నిరోధించే శక్తి ఉంటుంది. కాలిన గాయాల వల్ల ప్లాస్మా ఆవిరైపోవడంతో శరీరంలో విషపదార్థాలు పేరుకుంటాయి. దీన్నే 'ఇన్‌ఫెక్షన్' అంటారు. ప్లాస్మా తగ్గేకొద్దీ ఇన్‌ఫెక్షన్స్ పెరిగిపోతాయి. ప్లాస్మాను నిర్దిష్ట ఉష్ణోగ్రతల వద్ద సంవత్సరం పాటు నిల్వ ఉంచవచ్చు. అగ్ని ప్రమాద బాధితులకు, దీర్ఘకాలిక కాలేయ వ్యాధిగ్రస్తులకు ప్లాస్మాను ఎక్కువగా వినియోగిస్తారు. అలాంటివారికి సంజీవినిలా పనిచేస్తుంది.

### రక్త దానానికి అర్హతలు

సాధారణంగా, రక్తదాన సమయంలో ఒక వ్యక్తి నుంచి 450 మిల్లీ లీటర్ల రక్తాన్ని సేకరిస్తారు. రక్తం సేకరించే ముందు దాతకు కొన్ని పరీక్షలు చేస్తారు. రక్తదానం చేసేవారికి కొన్ని అర్హతలు కూడా ఉండాలి.

పద్దెనిమిదేండ్లు నిండాలి. అరవై ఏండ్లలోపు వారై ఉండాలి.

మానసికంగా, శారీరకంగా ఆరోగ్యవంతులై ఉండాలి

60 కిలోలకు పైగా బరువు కలిగి ఉండాలి.

రక్తపోటు సాధారణంగా ఉండాలి.

రక్తంలో హిమోగ్లోబిన్ తగినంత ఉండాలి.

చర్మవ్యాధులు ఉండకూడదు.

హెచ్‌ఐవీ తదితర అంటువ్యాధులు ఉండకూడదు.

రక్తదానం చేసిన సుమారు 21 రోజుల్లో శరీరం ఆ లోటును భర్తీ చేసుకుంటుంది.కాబట్టి, ఒకసారి రక్తదానం చేసినవారు, కనీసం మూడు మాసాల తరువాత మరో రక్తదానానికి సిద్ధం కావచ్చు. ఇంకో ప్రాణాన్ని నిలబెట్టడానికి సంసిద్ధత వ్యక్తం చేయవచ్చు. రక్తదానాన్ని మించిన మహాదానం లేదు. రక్తం ఇవ్వడం అంటే.. అమృతాన్ని ప్రసాదించడమే. అపోహలను, భయాలను వదిలిపెట్టి అర్హులంతా రక్తదానానికి ముందుకు రావాలి. కాకపోతే రక్తదానానికి వెళ్లేముందు కొన్ని జాగ్రత్తలూ అవసరం. ముందురోజు కంటినిండా నిద్రపోవాలి. రక్తదానానికి ముందు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. పుష్కలంగా మంచినీళ్లు తాగాలి. దీర్ఘకాలంగా ఏవైనా మందులు వాడుతుంటే.. ఆ విషయాన్ని తెలియజేయాలి.

### రక్తం తగ్గిపోతే..

రక్తం లేకపోతే మనిషి బతకలేడు. శరీరంలో ప్రవహించే రక్తం మెదడు, గుండెతో పాటు ఇతర అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరా చేస్తుంది. రక్త ప్రసరణ తగ్గిపోయినా, సరఫరా నిలిచిపోయినా.. మెదడు పనిచేయడం మానేస్తుంది. రక్తహీనత వల్ల ముఖ్యంగా బీపీ పడిపోతుంది. అంటే రక్తప్రసరణ ప్రవాహ తీవ్రత తగ్గుతుంది. దీనివల్ల మెదడుకు ప్రాణవాయువు అందదు. దీంతో మెదడు చైతన్యహీనం అవుతుంది. 'బ్రెయిన్‌డెడ్' అంటే ఇదే. రక్త ప్రసరణ ఆగిపోతే మెదడు 3 నుంచి 5 నిమిషాలకు మించి పనిచేయదు. ఈ సమయం దాటితే నిర్జీవ స్థితికి చేరుకుంటుంది. రక్తహీనత వల్ల దెబ్బతినే రెండో ప్రధాన అవయవం గుండె. రక్తప్రసరణ ఆగిన 30 నుంచి 45 నిమిషాల వరకు మాత్రమే కనాకష్టంగా పనిచేస్తుంది. అంతకు మించితే శాశ్వతంగా ఆగిపోతుంది.

# హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ మంచిదేనా?

వయసు మీద పడుతుంటే బట్టతల రావడం సహజమైన పరిణామం. కానీ ఈ సమస్య ఇప్పుడు యువతరంలో ఎక్కువగా కనిపిస్తున్నది. జుట్టు రాలిపోవడం అన్నది మన ఆత్మవిశ్వాసం, హుందాతనం మీద ప్రభావం చూపుతుంది. మానసికంగా కుంగదీస్తుంది. అయితే జుట్టు రాలిపోవడం, బట్టతల ఏమంత పెద్ద సమస్యలు కావు. వివిధ పరిష్కారాలు అందుబాటులో ఉన్నాయి.హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్.. సర్జరీ ద్వారా బట్టతలకు వెంట్రుకలు అమర్చే చికిత్స. ఇందులో భాగంగా తల వెనక, గడ్డం, ఛాతీలాంటి భాగాల నుంచి ఆరోగ్యవంతమైన వెంట్రుకల కుదుళ్ల (హెయిర్ ఫాలికిల్స్)ను తీసుకుని, జుట్టు ఊడిపోయిన భాగంలో అమరుస్తారు. అలా రాలిపోయిన వెంట్రుకల స్థానంలో శాశ్వతంగా కొత్త జుట్టు మొలిపిస్తారు. తలమీద మాత్రమే కాదు.. కనుబొమలు, గడ్డం లాంటి భాగాల్లో వెంట్రుకలు అమర్చడానికి కూడా ఈ సాంకేతికత ఉపయోగపడుతుంది. జుట్టు విపరీతంగా రాలిపోతుంటే.. తలపైన ఉన్న కుదుళ్ల మొదళ్లను మూసివేయడానికి థెర్మోస్కోపిక్ పరీక్షలు చేస్తారు. అవసరం అనుకుంటే.. ప్లేట్‌లెట్ రిచ్ ప్లాస్మా థెరపీ (పీఆర్‌పీ)తో సమస్యను కొంతమేర చక్కబెడతారు. ప్రాథమిక దశలో ఇది ఉత్తమం.

### దశను బట్టి చికిత్స

బట్టతల దశను బట్టి ట్రాన్స్‌ప్లాంటేషన్ చేస్తారు. సాధారణంగా 18 ఏండ్లు దాటిన ఎవరైనా ఈ చికిత్స చేయించుకోవచ్చు. కాకపోతే, 25 ఏండ్లు వచ్చేదాకా ఆగితేనే మంచిది. చిన్న వయసులోనే వచ్చే బట్టతల స్థిరంగా ఉండదు. పెద్దయ్యేకొద్దీ విస్తరిస్తూ పోతుంది. సర్జరీకి వెళ్లడానికి ముందు.. మందులు, ప్లేట్‌లెట్ రిచ్ ప్లాస్మా థెరపీ (పీఆర్‌పీ)తో సమస్యను కొంతమేర నివారించుకోవచ్చు. మరోదారి లేకపోతే.. హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు వెళ్లడమే ఉత్తమం. చిన్న వయసులో ట్రాన్స్‌ప్లాంట్ చేస్తే ఓ ఇబ్బంది ఎదురవుతుంది. బట్టతల విస్తరిస్తూ పోతున్నప్పుడు.. సర్జరీ చేయని భాగంలో వెంట్రుకలు రాలిపోకుండా వైద్యుల సలహాతో మందులు వాడాలి. లేకపోతే, అసహ్యంగా కనిపిస్తుంది. ఆ అతుకుల కంటే.. బట్టతలే నయం అనిపిస్తుంది. కాబట్టి, ఆలో చించి తగిన నిర్ణయం తీసుకోవాలి.





# ఆ లక్షణాలు ఉంటే..

మా పాప వయసు ఆరేండ్లు. ఏడాదికాలంగా తరచూ పొట్టలో నొప్పి అంటూ ఏడుస్తుంది. కాసేపటికే తగ్గిపోయిందని చెబుతుంది. పిల్లల డాక్టర్లను సంప్రదించాం. పొట్ట స్కాన్ కూడా చేయించాం. ఎలాంటి సమస్యాలేదని నిర్ధారించారు. ఇది ప్రమాదకరమా?

**ఓ పాఠకురాలు**

బడి వయసు పిల్లల్లో పొట్టనొప్పి సాధారణమే. చాలాసార్లు ఎలాంటి కారణమూ ఉండకపోవచ్చు. పేగుల్లో చలనం వల్ల నొప్పిగా అనిపించవచ్చు. అదీ కాసేపే. ఆ ఒక్కటీ తప్పించి ఏ ఇబ్బందీ ఉండదు. ఇలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులుగా మనం.. పిల్లల దినచర్యను గమనించాలి. మలబద్ధకం ఉందేమో తెలుసుకోవాలి. మల విసర్జన సాఫీగా జరుగుతున్నదా లేదా అనేది కనుక్కోవాలి. అజీర్తి లక్షణాలు ఉంటే ఆహారంలో మసాలాలు తగ్గించాలి. పోషకాహారం ఇవ్వాలి. బయటి తిండి దూరం పెట్టాలి. ప్రత్యేకించి అమ్మాయిల్లో యూరిన్ ఇన్ఫెక్షన్ కూడా పొట్టనొప్పికి ఓ కారణమే. అదే సమయంలో బిడ్డ పెరుగుదల ఎలా ఉందన్నదీ విశ్లేషించుకోవాలి. అన్నీ సాధారణంగా ఉంటే ఆందోళన అవసరం లేదు.

# ముల్లంగిలో మనకు తెలియని ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో..!



ముల్లంగి చూడటానికి తెల్లగా ఉన్నా తింటే ఘాటుగా ఉంటుంది. అందుకే దీన్ని డైరెక్ట్‌గా కూర వండటం చాలా తక్కువ. సాంబార్‌లో క్యారెట్‌కు బదులు ముల్లంగి వాడుతారు. ముఖ్యంగా ప్రకృతి మనకు అందించే ఈ ముల్లంగి వల్ల మనకు తెలియని ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి అనేక వ్యాధులకు దివ్య ఔషధంగా పనిచేస్తుంది.ముల్లంగి తింటే మలబద్ధకం మన దరిచేరదు. అజీర్తి అనే మాటే వినపడదు. కడుపు నొప్కపి, ఆకలి మందగించడం వంటి సమస్యలకు ముల్లంగి మంచి పరిష్కారం. రూపంలోనైనా, ముక్కలుగా తరుగుకునైనా తినొచ్చు. ఘాటు పోవడానికి ముల్లంగి ముక్కలకు కొంచెం ఉప్పు, మిరియాల పొడి, నిమ్మరసం కలుపుకుంటే బాగుంటుంది. లేదా సన్నగా కట్‌చేసిన ముల్లంగి ముక్కలను మెత్తగా నూరి చిక్కని రసంలా తయారు చేసుకుని అందులో తేనే కలుపుకుని రోజుకు మూడుసార్లు తీసుకుంటే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. ముల్లంగి గడ్డనే కాదు దాని ఆకులు కూడా మంచి మెడిసనే. ఆకులను నూరి రసంగా తయారు చేసుకుని రోజుకు ఒక కప్పు చొప్పున 15 రోజులు తాగితే కిడ్నీ సంబంధిత సమస్యలు దూరమవుతాయి.ముల్లంగి గింజలు కూడా మంచి ఔషధంగా పని చేస్తాయి. ఒక చెంచా ప్రతిరోజూ రాత్రిపూట తాగితే నెల రోజుల్లో శ్రీఘ్రస్కలన సమస్య తగ్గుతుంది. ముల్లంగిలో క్యాన్సర్ నిరోధక గుణాలుంటాయి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA
RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST :